# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 29 ఏప్రిల్ 2025

సంపుటి: 15, సంచిక: 22, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## రోడ్డు ప్రమాదంలో ఐదుగురి దుర్మరణం

కోనాపురెడ్డిపల్లి వద్ద లారీని వెనక నుండి ఢీ కొట్టిన కారు

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు



2

## భారత నావికాదళంలోకి రఫేల్ యుద్ధ విమానాలు

మెగా డీల్‌పై సంతకాలు చేసిన ఇరు దేశాలు

భారత సైనిక దళాల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు



2

### పిల్లలను అసెంబ్లీకి పంపించి....

# ఫామ్ హౌస్‌లో దాక్కుంటున్న కేసీఆర్

**అసెంబ్లీలో మా పిల్లలకే (కేటీఆర్, హరీష్ రావు) జవాబు చెప్పలేక పోతున్నారన్న కేసీఆర్**



- కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే
- ఈగ నేను అసెంబ్లీకి వచ్చి ఏం చేయాలన్న కేసీఆర్ వ్యాఖ్యలు దారుణం
- వాళ్లు పిల్లలు అని తెలిశాక అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారు
- రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి నిందలు మోపుతున్న కేసీఆర్
- పార్టీని విమర్శించిన కాంగ్రెస్ నేతలకు నేను సాయం చేయలేను
- అధికారం లేదనే అక్కసుతో కేసీఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- కాంగ్రెస్‌ను నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సీఎం రేవంత్ చర్చలు

**హైదరాబాద్ ఏప్రిల్ 28(నిఘా న్యూస్):** తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రసంగంలో పసలేదని ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతా భావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటు న్నారు. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని, తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా,ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరి గా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని, కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని, ఇకపై పథకాల గ్రౌండిరగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా ..మిగతా 2లో



## పద్మభూషణ్ అందుకున్న బాలకృష్ణ

**రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల ఉత్సవం**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 28(నిఘా న్యూస్):** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాల కృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను ..మిగతా 2లో



## సోనియా గాంధీ కాళ్లు మొక్కిన కేసీఆర్

**తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా..!**

**తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు**

**కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి**

**నల్గొండ,ఏప్రిల్ 28(నిఘా న్యూస్):** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి ..మిగతా 2లో



## రేవంత్‌కు భయపడుతున్న కేసీఆర్

**సోనియా గాంధీని దేవత అని, విలన్ అంటారా..!**

**కాంగ్రెస్‌ను పొగిడి..ఇప్పుడు విమర్శలా**

**మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సంగారెడ్డి ఏప్రిల్ 28(నిఘా న్యూస్):** గాంధీ కుటుంబంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి తిప్పికొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి భయానికే కేసీఆర్ అసెంబ్లీకి పోవడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. కేసీఆర్‌ను కడిగేస్తాడు అని భయం పట్టుకుందన్నారు. అది ..మిగతా 2లో

## ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు



**పైసా ఖర్చు లేకుండా రైతులకు సాయం**

**భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి**

**భద్రాచలం, ఏప్రిల్ 28(నిఘా న్యూస్):** ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ ..మిగతా 2లో



## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్**

**హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం**

2

# పర్యాటకుల ప్రాణాలు కాపాడలేక పోయాం

**కాశ్మీర్ అసెంబ్లీలో సిఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు**

**మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ**

**శ్రీనగర్ ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ..మిగతా 2లో





## భారత్ ప్రతీకార దాడి ఆసన్నం

**అత్యంత అప్రమత్తంగా ఉన్నాం: పాక్**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 28(నిఘా న్యూస్):** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ కఠిన చర్యలు తీసుకుంది. దీనిపై దాయాది దేశం అక్కసు వెళ్లగక్కుతోంది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల నడుమ పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా మహమ్మద్ ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఘటన నేపథ్యంలో భారత్ ప్రతీకార దాడి చేపడుతుందని, త్వరలోనే ఇది జరిగే అవకాశం ఉందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. “ఇప్పుడు అది (ప్రతీకార దాడి) జరగనున్న విషయం కాబట్టి.. మా బలగాలను ..మిగతా 2లో



## ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయి

**ఐటి గురించి మాట్లాడితే ఆశ్చర్య పోయారు**

**విట్ కాలేజీ క్యాంపస్‌లో చంద్రబాబు ప్రసంగం**

**అమరావతి ఏప్రిల్28(నిఘా న్యూస్):** తాను ఐటి గురించి మాట్లాడితే అంతా ఆశ్చర్య పోయారని, ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయని సిఎం చంద్ర బాబు నాయుడు అన్నారు. హైదరాబాద్‌లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీ పూర్తి చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు. స్టార్టప్ కంపెనీల కోసం వి-లాంచ్ పాడ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ‘ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారన్నారు. మే 2న ప్రధానమంత్రి మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోంది. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశారు .ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్టు కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్లు వస్తున్నాయి. మీరు ఉద్యగంలో సంతృప్తి చెందవద్దు.. కొత్త సంస్థలు ..మిగతా 2లో

### ఆక్రమిత కాశ్మీర్‌లో...

## ఉగ్ర స్థావరాలను తరలిస్తున్న పాక్



**కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట**

**శ్రీనగర్ ఏప్రిల్ 28(నిఘా న్యూస్):** ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని ..మిగతా 2లో

# పిల్లలను అసెంబ్లీకి పంపించి ఫామ్ హౌస్‌లో దాక్కుంటున్న కేసీఆర్



మొదటి పేజీ తరువాయి...

లాంఛింగ్ క్లోజింగ్ స్కీములు ఉండవని, ఏద్కెనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురు చూస్తున్నామని వెల్లడిరచారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో ఐదుగురి దుర్మరణం

చంద్రగిరి ఏప్రిల్ 28(నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కోనాపురెడ్డిపల్లి వద్ద నాయుడుపేట జాతీయ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.ముందు వెళ్తున్న కంటైనర్ను లారీని వెనకనుంచి కారు అతివేగంగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు సంఘటన స్థలం వద్ద మృతి చెందారు.మృతి చెందిన వారిలో ఇద్దరు పురుషులు,ఇద్దరు మహిళలు,ఒక బాలుడు ఉన్నారు.మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని తిరుపతి రుయా హాస్పిటల్ కు తరలించారు.విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఎస్పీ హర్షవర్ధన్ రాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద వివరాలు ఆరా తీశారు.

### ప్రమాదంపై విచారం వ్యక్తం చేసిన చంద్రబాబు

తిరుపతి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.పాకాల మండలం తోటపల్లి వద్ద కంటైనర్‌ను కారు ఢీ కొన్న ఘటనలో కారులోని వారు ప్రాణాలు కోల్పోయారు.ఈ ప్రమాదంలో ఐదుగురు చనిపోగా మరికొందరు గాయపడ్డారు.గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని జిల్లా అధికారులను సిఎం ఆదేశించారు.క్షతగాత్రులకు రుయా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సాయం అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.కార్యక్రమంలో డిఎస్పి బి.ప్రసాద్,సిఐ సుదర్శన ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయి

మొదటి పేజీ తరువాయి...

స్థాపించండి. సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా తెలుగోళ్లు, భారతీయులే. తీవ్రవాదం సమస్యలు భారత్‌ను ఏమీ చేయలేవు‘ అని చంద్రబాబు అన్నారు. వచ్చేనెల 2న ప్రధాని మోడీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని రాక కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తోంది ఏపీ ప్రభుత్వం లక్షలాదిగా రైతులు, ప్రజలు తరలి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సెక్రటేరియట్ వెనుక స్థలంలో అతిపెద్ద సభ ఏర్పాటు చేస్తున్నారు. ఆ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని మోడీని సీఎం స్వయంగా ఆహ్వానించారు. సభకు ప్రధాని మోడీ, మధ్యాహ్నం 3:25కి వస్తారు.. 3:32కి వేదిక మీదకు వస్తారు.. 3:50కి 11 నిముషాల అమరావతి పనుల వీడియో ప్లే అవుతుంది.. 4:05 నుంచి 40 నిముషాలు ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తారు.. ఆ తరువాత ప్రధాని నరేంద్ర మోడీ బయల్దేరి వెళ్తారు? అయితే? మోడీ రాక సమయంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు ఉంటాయి.. అలాగే రైతులు చేరుకోవడానికి కావాల్సిన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సీఎం ఆదేశించారు. ఇకపై ప్రధాని మోడీ పర్యటన పూర్తయ్యే వరకు ప్రతీరోజూ సీఎం సమీక్షలు నిర్వహించనున్నారు..ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే, ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు.

## భారత్ ప్రతీకార దాడి ఆసన్నం

మొదటి పేజీ తరువాయి...

అప్రమత్తం చేశాం. దాడుల జరిగే పరిస్థితుల్లో కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆ మేరకు చర్యలు తీసుకున్నాం” అని మంత్రి ఖవాజా ఆసిఫ్ ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే, తన అంచనాలకు దారి తీసిన వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. భారత్ దాడులకు పాల్పడే అవకాశం ఉందని తమ సైన్యం ప్రభుత్వానికి వివరించిందని తెలిపారు. ఈ విషయమై పాక్ అత్యంత అప్రమత్తంగా ఉందని, తమ ఉనికికి ప్రత్యక్ష ముప్పు ఉందని భావిస్తే అణ్వాయుధాలను ప్రయోగిస్తామని పేర్కొన్నారు.

### పహల్గాం ఘటన.. తెలీకుండానే ఉగ్రదాడిని రికార్డ్ చేసిన టూరిస్ట్!

పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీనికి భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో గుబులుగా ఉన్న ఆ దేశం.. పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులను ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది.

## ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

మొదటి పేజీ తరువాయి...

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం - 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు.

## సోనియా గాంధీ కాళ్లు మొక్కిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా, ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్ ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్ధం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీ పడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిరడి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్‌ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. దిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్‌ఆర్‌ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్‌ఆర్‌ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే, ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోందని ఉత్తమ్ అన్నారు

### భారత నావికాదళంలోకి

## రఫేల్ యుద్ధ విమానాలు

**మెగా డీల్‌పై సంతకాలు చేసిన ఇరు దేశాలు**

**భారత సైనిక దళాల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా**

**కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు**

న్యూఢిల్లీ ఏప్రిల్ 28(నిఘా న్యూస్): భారత సైనిక దళాల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి ఫ్రాన్స్ దేశంతో భారత్ ఇటీవలే ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ ఒప్పందంపై ఇరు దేశాలూ సంతకాలు చేశాయి. భారత్, ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య కుదిరిన ఈ భారీ ఒప్పందం విలువ 7.6 బిలియన్ డాలర్లు. అంటే భారత కరెన్సీలో రూ.64,000 కోట్లన్నమాట. ఒప్పందంలో భాగంగా భారత నావికాదళానికి ఫ్రాన్స్ నుంచి 22 సింగిల్ సీటర్, నాలుగు టు సీటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు రానున్నాయి. దీంతోపాటు వీటి నిర్వహణ, స్పేర్లు, లాజిస్టికల్ సపోర్ట్, శిక్షణకు సంబంధించిన అంశాలు సకాలంలో పూర్తయ్యేలా ఫ్రాన్స్ ప్రభుత్వమే చూసుకుంటుంది. వాయుదళ శక్తిని పటిష్టం చేసే లక్ష్యంతో రఫేల్ యుద్ధ విమానాలను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. శక్తివంతమైన ఆధునిక ఆయుధ వ్యవస్థలను కలిగి ఉండే రఫేల్ యుద్ధ విమానాలు భారత నౌకాదళ పోరాట శక్తిని బలోపేతం చేయనున్నాయి. నాలుగేళ్లలో రఫేల్ యుద్ధ విమానాల సరఫరా ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇక ఒప్పందం ప్రకారం.. తొలిబ్యాచ్ 2029లో రావొచ్చని.. 2031 నాటికి మొత్తం చేతికొచ్చే అవకాశాలున్నాయి.



## పద్మభూషణ్ అందుకున్న బాలకృష్ణ

మొదటి పేజీ తరువాయి...

పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్ ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏకైక అగ్ర నటుడిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

## రేవంత్‌కు భయపడుతున్న కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

తప్పించు కోవడానికి అసెంబ్లీకి పోవడం లేదన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు. చాలా అనుభవజ్ఞులు అని జగ్గారెడ్డి అన్నారు. కానీ రేవంత్, కేసీఆర్ సభలో ఎదురు పడండి తెలంగాణ శాసనసభ ఎట్లా ఉంటాదో చూద్దాని సవాల్ విసిరారు. నిన్న రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. గాంధీ కుటు-ంబం కోసం నెలలు నెలలు వెయిట్ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చే వరకు గాంధీ కుటుంబం హీరో అని కొనియాడారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత డూప్లికేట్ గాంధీలు అయ్యారా అని ప్రశ్నించారు. ప్రజల పట్ల కాంగ్రెస్ హీరో అని.. ప్రతిపక్షానికి విలన్ అన్నారు. బీఆర్‌ఎస్ ఉనికి కాపాడుకునే పనిలో సభలో జరిగిందన్నారు. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు. చాలా అనుభవజ్ఞులని జగ్గారెడ్డి అన్నారు. ఇప్పుడు గతాన్ని మర్చిపోయి మాట్లాడారని డుబ్లికెట్ గాంధీలు అనడం ఆశ్చర్యం అనిపించిందని జగ్గారెడ్డి చెప్పారు. కేసీఆర్ తెలంగాణ నినాదం నుంచి వెనక్కి తగ్గాలని అనుకున్న సమయంలో ఆయన్ని లేపింది కాంగ్రెస్ నేతలే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విభజన జరగాలి అని మా పార్టీ నేతలే వెనక నిలబడి నడిపించారన్నారు. కాంగ్రెస్ నాయకత్వం వెనకాల లేకుంటే కేసీఆర్ దీక్ష జరిగేది కాదు. ఇది వాస్తవం విమర్శ కోసం చెప్పడం లేదు. రాహుల్ గాంధీ పై కేసీఆర్ మాట జారాడు. మీ మాట పై మీకే విలువ లేదా, సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు అని చెప్పింది నువ్వే కదా, రాహుల్ గాంధీ తెలంగాణ ఇచ్చేయండని చెప్పిన తర్వాతే పక్రియ మొదల్కొంది. అప్పుడేమో రాహుల్ సోనియా గాంధీ దేవుళ్ళు అన్నావు. ఇప్పుడు కేసీఆర్ కడుపు నిండి ఉన్నది కాబట్టి దయ్యాలు అయ్యారా ఇవాళ. కేసీఆర్ అనవసరంగా మాట తూలుతున్నారు. నీ పార్టీకి నువ్వు ఎట్లా ప్రచారం చేశావో మా పార్టీకి రాహుల్ గాంధీ ప్రచారం చేశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలి. బేషరతుగా క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కానీ ఈ వయసులో ఇంత దిగజారి మాట్లాడుదు అవసరమా, ఎథిక్స్ తో రాజకీయాల్లో ఉన్న కుటుంబం కేవలం రాహుల్ గాంధీ కుటుంబమే. బ్రిటిష్ పాలనలో కూడా లక్షల కోట్లు- ఆస్తులు ధారాదత్తం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం. బీఆర్‌ఎస్ ఢిల్లీకి సంచులు మోయలేదా, ఢిల్లీ ఒరిస్సా పంజాబ్ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు డబ్బులు పంపింది నువ్వు కాదా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఆరేడు రాష్ట్రాలకు సంచులు పంపింది కేసీఆర్ కాదా అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

హైదరాబాద్ ఏప్రిల్ 28(నిఘా న్యూస్): హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

## ఆక్రమిత కాశ్మీర్‌లో... ఉగ్ర స్థావరాలను తరలిస్తున్న పాక్

మొదటి పేజీ తరువాయి...

అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడిరది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టుపక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు సైనికాధికారి వెల్లడిరచారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇంటెలిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టెక్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లీ వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేక పోయాం

మొదటి పేజీ తరువాయి...

ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ, భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా,మరేద్కెనా రోజు లేవనెత్తుతానని చెప్పారు.పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పని చేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయి. పహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టుకొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాము భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదు. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారి కాపాడలేకపోయానన్నారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది.ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండిరచారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.



బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గన్ పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళు లర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ నాయకులు.

*-నాంపల్లి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):*

## మల్లాపూర్ అభివృద్ధికి కోటి 74 లక్షల నిధులు

### సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**మల్లాపూర్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో మల్లాపూర్ అభిరుద్ధి కొరకై సుమారు కోటి74 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ 64 లక్షలతో బీటి రోడ్ కార్పెటింగ్, బీరప్పగడ్డ నుండి మల్లాపూర్ ఇండస్ట్రీ, మానిక్ చంద్ వరకు, రూ 35 లక్షలతో, వెంకటరమణ కాలనీలో సీసీ రోడ్డు పనులు,రూ 30 లక్షలతో, బ్రహ్మపురి కాలనీలో సీసీ రోడ్డు పనులు,రూ 45 లక్షలతో సింగం చెరువు తండా స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిధులు. మంజూరు కావడం పట్ల కప్పరా సాయికిరణ్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## సీతారామ కాలనీ అధ్యక్షుడిగా గూడూరు రమేష్



**ఉప్పల్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ సీతారామ కాలనీ అధ్యక్షుడిగా గూడూరు రమేష్ గౌడ్ ఎన్నిక య్యారు. ఈ మేరకు హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో రమేశ్ గౌడ్ 64 ఓట్ల తో తన ప్రత్యర్థి బజారు జగన్ గౌడ్ పై విజయం సాధించారు. ఎన్నికల అధికారులుగా పల్లె రాజ్ కుమార్ గౌడ్, కేదారి ప్రమోద్, వెంకటేశం, అప్పారావు వ్యవహరించారు. ఎన్నికల్లో రమేష్ గౌడ్ కు 136 ఓట్లు రాగా తన ప్రత్యర్థి బజారు జగన్ గౌడ్ కు 72 ఓట్లు వచ్చాయని, ఒక ఓటు చెల్లలేదని కమిటీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రమేష్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం పాటుపడతానని పేర్కొన్నారు. కాలనీలోని పెద్దలందరినీ కలుపుకుపోయి అవసరమైన కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రమేష్ గౌడ్ ను కాలనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

## పోలీసు మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేసిన సిపి



**వరంగల్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన ఏ.ఎస్.ఐ మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రమేష్ కుటుంబాలకు పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసిన 7లక్షల 89వేల920 రూపాయల చొప్పున చెక్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చెక్కును మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి, ఏ.ఓ.రామకృష్ణ స్వామి, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

## ఏనుగుల దాడిలో నష్టపోయిన పంట

### పరిశీలించిన వ్యవసాయ అధికారిణి పుష్పావతి



**చంద్రగిరి, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గానుగపెంట పంచాయతీ, చిన్నపావయ్యగారిపల్లి గ్రామాలలో గత రెండు రోజులుగా ఏనుగులు పంట పొలాలపై దాడులు చేసి తీవ్రంగా పంట నష్టపరుస్తున్నాయి. విషయం తెలుసుకున్న వ్యవసాయ అధికారి పుష్పావతి, హార్టికల్చర్ సిబ్బంది ఆ గ్రామాలకు వెళ్లి నష్టపోయిన పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. చేతికొచ్చిన పంటలు నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ సిబ్బంది వనజ,రైతులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** శ్రీ కాళహస్తి పురపాలక సంఘం కార్యాలయం నందు కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పురపాలక సంఘ అధికారులు మహిళలు ఘన స్వాగతం పలికారు. పహాల్గం ఉగ్ర డాడి ఘటన లో 26 మందిని అతి దారుణంగా కిరాతకంగా పాకిస్తాన్ వాళ్ళు చంపేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఇల్లు బాగుండాలంటే ఇంట్లో మహిళ ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలి అని చంద్రబాబు నాయుడు ఒక మంచి ఆలోచనతోని ఉమెన్ ఎంపవర్మెంట్ సేవలో మహిళలు ముందుకు దూసుకుపోవాలనే ఉద్దేశంతోనే టైలరింగ్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. కుట్టుమిషన్లు ఇవ్వడం అనేది మంచి ఆలోచనలు చేశారు. మన పని మనం చేసుకుని నాలుగు రూపాయలు సంపాదించగలిగితే దానికన్నా గొప్ప ఆనందం ఏముంటుందని ఆయన పేర్కొన్నారు. కాబట్టి చంద్రబాబు ఆలోచన మేరకు ఉచితంగా ప్రతి ఒక్కరికి కూడా కుట్టు మిషన్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నాము, శ్రీ కాళహస్తిలో ఇప్పటికి 600 కుట్టు మిషిన్లు ఇవ్వండం జరిగిందని తెలిపారు. ఇంకా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ అమర్నాథ్ మున్సిపల్ కమిషనర్ మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్ బుజ్జి ఢిల్లీ బాబు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం రెండు కిలోమీటర్ల నడక


### సచివాలయం ముందు పలు గ్రామస్తుల ధర్నా




**మొవ్వ, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం కాజా గ్రామంలో 1, 9, 10 వార్డు ప్రజలకు సుమారు 100 కుటుంబాలు వారికి తాగునీరు రావటం లేదని చాలా ఇబ్బందులు పడుతున్నామని, రెండు కిలోమీటర్లు వెళ్లి తాగునీరు తీసుకుని రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని, సీల్ పంపు ఉన్న దగ్గర స్థానికులు గొడవపడి ఇక్కడకు రావద్దని అంటున్నారని, కావున ఐలూరు నుంచి వచ్చే తాగునీరు మా వార్డుకు పైప్ లైన్ ఏర్పాటుచేసి అందరికీ తాగునీరు అందేలా కృషి చేయాలని, వేసవి కాలం కనుక ట్యాంకర్ల ద్వారా అయినా మంచినీరు సప్లై చేయాలని కోరుతూ కాజ 1,9,10 వార్డు నివాసితులు సోమవారం సచివాలయం వద్ద ఖాళీ మంచినీటి బిందలతో ధర్నా నిర్వహించి సచివాలయ టెక్నికల్ అసిస్టెంట్ కి సంతకాలతో కూడిన వినతి పత్రం అంద చేసినారు, ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్, పైప్ లైన్ కు నిధులు శాంక్షన్ అయినాయని, త్వరలో పనులు ప్రారంభించి పైపు లైన్ ద్వారా తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు, కాజ శాఖ కార్యదర్శి కొడాలి కరుణాకర్ రావు, పార్టీ సభ్యులు జానుబాబు, స్థానిక 1, 9, 10 గ్రామస్తులు కాగిత నాగ దుర్గ భవాని, మంద పాక ప్రమీల, జీవి నాంచారమ్మ, వెంకటేశ్వరమ్మ, సుబ్బారావు, మాధవి, రజిని, కామాక్షి, పద్మ, పార్వతి, ఆదిలక్ష్మి, వరలక్ష్మి ,కవిత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఎండ దెబ్బకు ఆయుర్వేదంతో ఉపశమనం

### ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్.కే.శ్రీనివాసరావు




**హైదరాబాద్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** ఎండాకాలం ఆయుర్వేద డాక్టర్లు సూచించిన ప్రకారం ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే ఎండలతో ఉపశమనంగా ఉంటామని సీనియర్ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్.కే.శ్రీనివాసరావు వెల్లడించారు. ఆయుర్వేద వైద్యం అతి పురాతన కాలం నుండికొనసాగుతుందని విశ్లేషించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని పాలీ క్లినిక్ ఆయుర్వేదం ఆరోగ్య కేంద్రంలో వివిధ అనారోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు ఆయుర్వేద వైద్యంలో భాగంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఎండల తీవ్రత అధికంగా కొనసాగుతుంది. కావున ఎండల ఉపశమనం కోసం ప్రజలు శీతల పానీయాలను త్రాగకూడదని సూచించారు. ఐస్ క్రీమ్ జోలికి వెళ్లకపోవడమే ఉత్తమం అని పేర్కొన్నారు. ఆయుర్వేదం ప్రకారం పాటించవలసిన ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. మట్టి కుండలోని మంచివి చల్లని నీళ్లు త్రాగడం శ్రేయస్కరం అన్నారు. నిమ్మరసంతో చేసిన నిమ్మరసం నీరు త్రాగాలని సూచించారు. నిమ్మరసంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఔషధ గుణం ఉన్నదని గుర్తు చేశారు. నిమ్మరసం త్రాగడం వలన శరీరంలో నీటి శాతం తగ్గకుండా (డిహైడ్రేషన్ కు గురికాకుండా) ఉంటామన్నారు. డ్రీహైడ్రేషన్ కు లోనైనప్పుడు ఇంట్లో లభ్యమయ్యే చింతపండు పులుసులో నీరు కలిపి పచ్చిపులుసు చారు చేసి త్రాగాలన్నారు. పచ్చి మామిడికాయ ఉడకబెట్టి పిసికి అందులో ఉప్పు, చక్కెర జిలకర పొడి కలిపి చల్లార్చి త్రాగాలని తెలిపారు. బెల్లంను నీళ్లలో కరిగించి అందులో ఇలాయిచి, నిమ్మరసం కలిపి తాగడం వలన ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అధిక ఎండలతో మూత్రంలో మంట అనిపించినప్పుడు ధనియాలు ఒక చెంచా ఒక గ్లాసు నీళ్లలో కలిపి మరిగించి వడబోసి అందులో చక్కెర కలిపి త్రాగడంతో మూత్రంలో మంట తగ్గుతుందని సూచించారు. ప్రకృతి పరంగా సహజ సిద్ధంగా లభించే నీటి శాతం అధికంగా ఉండే కాలానుగుణంగా లభించే పండ్లు తీసుకోవాలని తెలిపారు. తెల్లారు జామున లేచి అరగంటసేపు ప్రతిరోజు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. ఉదయం సాయంత్రం స్నానం చేయడంతో ఎండాకాలం చెమట కాయలు ఏర్పడవని చెప్పారు. మసాలా దినుసులతో వండిన ఆహార పదార్థాలు తినకూడదని సూచించారు. ఆయుర్వేద వైద్యంలో పోషక విలువలు కలిగిన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. పోషక విలువల ఆహారం ప్రాధాన్యత తెలిపారు. ఇంట్లో వండిన పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా భుజించాలని కోరారు. ఏపూటకు వండిన ఆహారం ఆ పూటకు తినడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటాడని స్పష్టం చేశారు. పోషక విలువలు కలిగిన ఆహారం తినడం వలన మనిషి ఆరోగ్యంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటాడని ప్రజలకు భరోసా కల్పించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ప్రయాణాలు కొనసాగించడంతో ఎండ దెబ్బకు గురికాకుండా ఆరోగ్యానికి ఉపశమనంగా ఉంటుందని తెలిపారు. ఎండాకాలం ఆరోగ్య జాగ్రత్తలు పాటించి, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆకాంక్షించారు.

# పహల్గామ్ మృతులకు హిందూ జాగృతి నివాళి






**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** కాశ్మీర్ పహాల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి.. చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీలు బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్చుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని, ఈరోజు కాశ్మీర్ లోని పహాల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో వణుకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.

## ఉద్యాన శాఖపై వ్యవసాయ శాఖ పెత్తనం

### వ్యవసాయ శాఖ కబంధ హస్తాల నుంచి కాపాడాలని గ్రామ ఉద్యాన సహాయకుల విజ్ఞప్తి



**నంద్యాల, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** వ్యవసాయ శాఖ కబంధ హస్తల నుంచి ఉద్యాన శాఖను కాపాడాలని గ్రామ ఉద్యాన సహాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాబ్ చార్ట్ ప్రకారం మాత్రమే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని, కార్యాచరణలో బాగంగా సోమవారం నిరసన తెలియజేస్తూ జిల్లాలోని గ్రామ ఉద్యాన సహాయకులు నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజుకు వినతి పత్రం అందుచేశారు. వ్యవసాయ శాఖ సామాజిక మాధ్యమాల నుంచి వైదొలగడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ హార్టికల్చర్ జేఏసీ సమావేశంలో జేఏసీ నేతలు మాట్లాడుతూ పేరుకు తాము ఉద్యాన సహాయకులమైనప్పటికీ తమపై పెత్తనమంతా వ్యవసాయ శాఖ అధికారులేదనన్నారు. తమకు వ్యవసాయ శాఖ పనులను అప్పగించడంతో ఉద్యాన రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించ లేకపోతున్నామని తెలిపారు. ఆరేళ్లుగా ఎటువంటి పదోన్నతులు, బదిలీలు లేవని, అధిక ఒత్తిడికి గురవుతూ ఉద్యాన సహాయకుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ప్రభుత్వనికి తమ గోడును వినపించుకున్నామన్నారు. కావున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉద్యాన సహాయకులను మాతృశాఖలో విలీనం చేయాలని కోరుకుంటున్నామన్నారు.

## కోతులు వీధి కుక్కలతో ప్రజల ప్రాణాలకు ముప్పు

### వరంగల్ మున్సిపల్ కమిషనర్ కు బిఎస్పి నేతల ఫిర్యాదు



**వరంగల్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** వరంగల్ లో కోతుల వల్ల మనుషుల ప్రాణాల హాని జరుగుతుంది, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయిన వారు ఉన్నారు. పట్టించుకోని వరంగల్ జి డబ్ల్యూ ఎం సి అధికారులు, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పెడ చెవి పెడుతున్న మున్సిపల్ అధికారులు, రెండు రోజుల క్రితం వరంగల్ జిల్లా కడిపికొండ గ్రామంలో 65 సంవత్సరాల వృద్ధురాలిని, కోతులు చెయ్యి పై దాడి చేయగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స తీసుకోగా 8 కుట్లు పడినాయి. కొత్తవాడలో ఒక బాలుడు పై కోతులు దాడి చేయక చేయికి గాయమై తల్లడిల్లుతున్న బాలుడు, వరంగల్ నగరంలో వీధి కుక్కల గురించి చెప్పనవసరం లేదు, కుక్కల వల్ల పసిపిల్లల ప్రాణాలు వదిలిన సందర్భాలు ఉన్నాయి, అయినా గాని మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇకనైనా కోతులను, కుక్కలను పట్టి వాటిని మనుషులు తిరగని దూర ప్రదేశాలకు తరలించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కు బిఎస్పి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్ రాంబాబు తదితరులు వినతి పత్రం అందజేశారు.

## సౌత్ స్వరూప్ నగర్ లో కొవ్వొత్తుల ర్యాలీ



**ఉప్పల్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** ఇటీవల జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా గార్లపల్లి మహేశ్వర్ ఆధ్వర్యంలో సౌత్ స్వరూప్ నగర్ కాలనీ నుండి ఉప్పల్ బస్టాండ్ వెంకటేశ్వర కమాన్ వరకు ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదం, హింసకు వ్యతిరేకంగా ఐక్యత, శాంతిని కోరుతూ కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. ఈ ర్యాలీలో అన్ని వయసుల వారు పాల్గొన్నారు. తమ దైనందిన జీవితంలో శాంతి, సహనాన్ని ప్రోత్సహిస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో ఉప్పల్ ఎస్.ఐ.చిరంజీవి, లేతాకుల రఘుపతి రెడ్డి, బర్ల కృష్ణ, గార్లపల్లి శివ ప్రసాద్, మెరుగు కృష్ణయ్య, నామ విశ్వనాథ్, కరుణాకర్, శ్రవణ్ కుమార్, శివకృష్ణ గౌడ్ సురేష్ నామ కార్తీక్ లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## విశాఖ మేయర్ పీలాను సన్మానించిన టిడిపి నేతలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** జీవీఎంసీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావుని సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర 82, 83 డివిజన్ల టిడిపి ఇంచార్జ్ లు పోలరపు త్రినాథ్ బొద్దపు ప్రసాద్ సమక్షంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మేయర్ పీలా శ్రీనివాసరావును అనకాపల్లి టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ ఎస్.భానుచందర్ ను శాలువాతో అభినందించి సత్కరించారు.

## సాదత్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

### కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన నవీన్ గౌడ్



**పహాడీషరీఫ్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** సాదత్ కాలనీలో డ్రైనేజ్ అవుట్ లెట్ సమస్యను పరిష్కరించాలని 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చింత కింది నవీన్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కెంచె లక్ష్మీనారాయణతో కలిసి కమిషనర్ వెంకట్రావ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ గౌడ్ మాట్లాడుతూ రహదారి మధ్యలో మురుగు నీరు నిలవడం జరుగుతుందన్నారు. దానివలన నడవడానికి కాలనీ వాసులకు, ఇబ్బంది కలుగుతుందన్నారు. మురుగు సమస్యతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మురుగు సమస్య లేకుండా పరిష్కరించాలని కమిషనర్ ను కోరారు.

## ఉప్పల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఉప్పల్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000-2001 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఉప్పల్ లో ఘనంగా జరిగింది. ఆత్మీయ సమ్మేళనానికి ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, మారయ్య, శ్రీశైలం, అనంత రెడ్డి, సుదర్శన్, పద్మావతి, పద్మ, సంధ్య రాణి తదితరులు పాల్గొని విద్యార్థులతో ఆత్మీయంగా పలకరించుకున్నారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని విన్నానాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల అనంతరం ఆదివారం కలుసుకొని ఆత్మీయత పంచుకున్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై రైస్ మిల్లర్లతో ఆర్డీవో సమీక్ష



**తూప్రాన్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** తూప్రాన్ ఆర్ డి ఓ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని రైస్ మిల్లర్ల యాజమాన్యం, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఐకెపి ప్యాక్స్ ల సీఈఓలు, సీసీఎస్, ఏపీ ఎంఎస్, లారీ కాంట్రాక్టర్ లతో తూప్రాన్ ఆర్ డిఓ జయచంద్రారెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకుఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ధాన్యం కొనుగోలు ఇంకా మొదలు కానీ పిపిసి కేంద్రాలలో కొనుగోలను తక్షణమే మొదలు పెట్టాలని ఆదేశించారు. కొనుగోల అయిన తక్షణమే ట్యాబ్ ఎంట్రీ చేసి లారీలో లోడ్ చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లర్లు వచ్చిన ధాన్యం లోడ్ ను వెంటనే దించుకోవాలని లోడ్ దింపిన పిదప ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలిచ్చారు, లారీ కాంట్రాక్టర్లు లారీలను ఎప్పటికప్పుడు ఇబ్బంది చోటు చేసుకోకుండా పిపిసి. సెంటర్ల వద్ద ఉంచాలని లారీ కాంట్రార్లకు సూచించారు, లారీలు అందుబాటులో లేనప్పుడు ట్రాక్టర్ లు డీసీఎంల ద్వారా ధాన్యం రవాణా చేస్తే ఆ వాహన యజమానులకు ప్రతి ఆదివారం డబ్బులు చెల్లించాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లను ఆర్డీవో ఆదేశించారు. ఈ సమావేశంలో డివిజన్ లోని తహసీల్దార్ లు ఐకెపి, సింగిల్ విండో సొసైటీ, సీఈవోలు, రైస్ మిల్లర్ యాజమాన్యాలు హాజరయ్యారు.

## అగ్ని ప్రమాదంలో.. కాలిపోయిన గుడిసె వాసులను ఆదు కోవాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** అగ్ని ప్రమాదంలో కాలిపోయిన గుడిసె వాసులను ఆదుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి కి సోమవారం సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26న (శనివారం) మధ్యాహ్నం సమయంలో భూ పోరాట కేంద్రం రావినారాయణ రెడ్డి కాలనీ ఫేస్ -3 లో గుడిసెల్లో ఆకస్మికంగా మంటలు చెలరేగి సుమారుగా 200 గుడిసెలు కాలి బూడిదగా మారాయి. అక్కడ ఉన్న వాళ్ళు అందరు కూడా పనులకు వెళ్ళటం వలన వారి సర్వం అన్ని కూడా కోల్పోయారు. వారికి ఒక లక్ష రూపాయలు నష్ట పరిహారం, నివాసయోగ్యత కోసం విద్యుత్, మంచి నీరు సదుపాయాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. దానికి కలెక్టర్ సానుకూలంగా మాట్లాడినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారీ, ముత్యాల యాదిరెడ్డి, సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహా, పొన్నాల యాదగిరి, అరుణ,నవనిత మధు, సక్కు నాయక్, సైదులు, నిరంజన్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి, చిట్కుల్, ఇస్నాపూర్ గ్రామాల పరిధిలో తాగునీటి సరఫరా అంశంలో నెలకొన్న ఇబ్బందులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి, ప్రజలకు మంచినీటిని అందించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ ఉన్నత అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ముత్తంగి, ఇస్నాపూర్ గ్రామాల పరిధిలో చేపడుతున్న పనుల మూలంగా తాగునీటి పైప్లైన్లు పగిలిపోవడం మూలంగా ప్రజలకు మంచినీటి సరఫరా అంశంలో ఇబ్బందులు తలెత్తయని అధికారులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వేసవి కాలం కావడంతో ప్రజలు మంచినీటి అంశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. తాత్కాలిక ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సరఫరాను ప్రారంభించాలని ఆదేశించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో నూతన మంచినీటి ట్యాంకుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మిషన్ భగీరథ స్థానిక అధికారులు ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని కోరారు. రామేశ్వరం బండ గ్రామ పరిధిలోని వీకర్ సెక్షన్, ఇంద్రపురి కాలనీలలో జనాభాకు అనుగుణంగా మంచినీరు రావడంలేదని, వెంటనే సరఫరాను పెంచాలని ఆదేశించారు. దీంతోపాటు ఇంద్రేశం సత్యసాయి వాటర్ పంప్ హౌస్ సమీపంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మిషన్ భగీరథ ఎస్ ఇ రఘువీర్, ఈ ఈ విజయలక్ష్మి, డిఈలు సుచరిత, శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నేతలు



**ఏప్రిల్, 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. రామంతాపూర్ నేతాజీ నగర్ లో వలపు శ్రీకాంత్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు రఫిక్ ఆధ్వర్యం లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లీందన్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరినవారిలో బల్లెం గౌతమ్,కిరణ్ సాయి గైక్వాడ్, కిషోర్, విజయ్, శరత్, అశ్విన్, ప్రవీణ్, రూపేష్, రోహిత్, సాద్విక్, వినయ్, బన్నీ, చింటూ, మహి, పవన్ కుమార్, బాబులు, మహేందర్, శివమణి, హరీష్, రవి, షబానా, స్వాతి, మహేశ్వరి, అంజుం, మెహబూబా,శంకరమ్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రఫీక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఆకారపు అరుణ్, కోఆర్డినేటర్ లింగంపల్లి రామకృష్ణ,ఉపేందర్ రెడ్డి సతీష్ గౌడ్, గరిక సుధాకర్ ,సందీప్, గోల్సుల స్వామి,కె స్వామి,కాయ ఉపేందర్, నయీం, బెజాం యాదగిరి, అనిల్,బుల్లెట్ అశోక్, సచిన్, భూరన్ జిల్లు, భాస్కర్, శగా శ్రీధర్, నామ్ రాజీ రెడ్డి, అరుణ్ సాయి, కిషోర్, వినయ్ గౌడ్, ముత్యాల బాబు,నాగ మల్లయ్య, శంకర్,శంకర్ గౌడ్, చింటు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను తక్షణమే శిక్షించాలి




**బాలాపూర్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్ పహల్గావ్ ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన హిందువులకు నివాళు లర్పిస్తూ, మతం అడిగి మరి ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను తక్షణమే శిక్షించాలని బాలాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ల శ్రీనివాస్ గుప్తా కోరారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని బడంగ్పేట్ కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం కార్యాలయం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు బాలాపూర్ ఆర్యవైశ్య సంఘం మండలం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దుర్ఘటన దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ప్రభుత్వం ఉగ్ర మొక్కలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాదంపై పోరాటంలో దేశ సైనికులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మాజేటి మురళీధర్ గుప్తా, కన్యకా పరమేశ్వరి ఆలయ ట్రస్ట్ చైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మీర్పేట్ సంఘం అధ్యక్షులు మంచన ప్రేమ్ గుప్తా, కార్యదర్శి రవీందర్ గుప్తా, కోశాధికారి శ్యాం ప్రసాద్ గుప్తా, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు తోపునూరి శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి వెంకటేశ్వర్లు గుప్తా, నాదర్గుల్ సంఘం సభ్యులు ఆర్యవైశ్యులు మహిళలు పాల్గొన్నారు.

# రైతులు భూ భారతిపై అవగాహన పెంచుకోవాలి


### జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



**సిద్దిపేట, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్ఓఆర్ భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం మనో చౌదరి అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఐఓసి మీటింగ్ హాల్ లో గజ్వేల్ మండల రైతులు, ప్రజా ప్రతినిధులతో భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు ఎదుర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలను స్వీకరించి 14 ఏప్రిల్ 2025న భూ భారతి చట్టం అమలులోకి తెచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని రైతులకు అవగాహనా కలిగేలా వివరించారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు తావివ్వకుండా ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, మండల ప్రత్యేక అధికారీ సువర్ణ, తహసిల్దార్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ ముస్లింలకు గొప్ప వరం

**గన్నేరువరం, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** గన్నేరువరం మండల కేంద్రంలో సోమవారం బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో వక్ఫ్ చట్ట సవరణ 2025 జనజాగరణ అభియాన్ మండల కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పేద మధ్యతరగతి ముస్లిం ప్రజలకు లబ్ధి చేరేలా చట్టాన్ని రూపొందించారని అన్నారు.ఇకనుండి వక్ఫ్ బోర్డ్ ద్వారా ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే కోర్టులకు వెళ్లే విధంగా చట్టాన్ని రూపకల్పన చేశారు వక్ఫ్ ఆస్తులు కేవలం కొన్ని వర్గాలకే లబ్ధి



ఉండేది అన్నారు. బోర్డులో ముస్లిం ఇతర సభ్యులను కూడా ఇద్దరు వ్యక్తులను జోడించడం శుభ పరిణామం అని అన్నారు. కాంగ్రెస్ ఓట్ బ్యాంకు రాజకీయాలు చేస్తూ ముస్లిం మెప్పుకోసం పనిచేసింది అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ నెంబర్ విలాసాగరం రామచంద్రం గాదే వెంకన్న బండి తిరుపతి అట్టికం రామచంద్రం మచ్చ బాలరాజు అట్టికం రమేష్ వీరవేణి రమణ బుర్ర చంద్రశేఖర్ బుర్ర ప్రశాంత్ బుర్ర నరేష్ కోతి వెంకటేశం చుక్కల రాజకుమార్ రాజిరెడ్డి జాడిగాపు వినయ్ దానవేణి ప్రశాంత్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను పరిశీలించిన మాజీ మేయర్



**మేడిపల్లి, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 7వ డివిజన్‌లో సిసి రోడ్ల అభివృద్ధి పనుల కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాడుగుల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణం ద్వారా స్థానికులకు రాకపోకలు సులభతరం అవుతాయని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుర్ర శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, మోహన్ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో ర్యాలీ




**కరీంనగర్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్ లో జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం మృతులకు సంతాపం తెలుపుతూ కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఉగ్రవాదులపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారత్ మాత కి జై,వందే మాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా ఉపాధ్యక్షుడు సామ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి శ్రీనివాస్,కొత్త ప్రకాశ్, రవీందర్, ఎల్ చంద్ర శేఖర్, టౌన్ అవోపా అధ్యక్షుడు నలుమచు సుదర్శనం, మాజీ అధ్యక్షులు కట్కూరి సుధాకర్, మారుతి, అంజయ్య, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.-

## కమిషనరేట్‌లో పాత వస్తువుల వేలం విజయవంతం





**కరీంనగర్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఉపయోగించబడిన పాత వస్తువుల వేలం సోమవారం కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వేలం ద్వారా మొత్తం 4,41,100 ఆదాయం సమకూరిందని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. వేలంలో వివిధ రకాలకు చెందిన మొత్తం 7 లాట్లను ఉంచగా, వాటికి మంచి స్పందన లభించింది. పాత ఫర్నిచర్, ఇతర పనికిరాని వస్తువులను కొనుగోలు చేయడానికి పలువురు ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం జమ చేస్తామని వెల్లడించారు. ఈ వేలం విజయవంతం కావడానికి సహకరించిన సిబ్బందిని ఆయన అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి



**ముస్తాబాద్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** నూతనంగా నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిష్పక్షపాతంగా అర్హులకు కేటాయించాలని ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ యూత్ నాయకుడు బైతి నవీన్ తెర్లుమద్ది గ్రామంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు కట్టివ్వాలని చెబుతుంటే పార్టీ నాయకులు మాత్రం తమకు నచ్చినట్లుగా కమిటీని వేసుకొని ఎలాంటి అర్హత లేకుండా ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు ఇష్టానుసారంగా తమకు నచ్చిన వారికి కేటాయించడం సరికాదన్నారు.గ్రామాలలో గ్రామసభ నిర్వహించి ఆ సభ ద్వారా గ్రామస్తుల సమక్షంలో అర్హులైన వారికి ఇండ్ల జాబితా ఎంపిక చేయాలని సూచించారు. కాంగ్రెస్ పెద్దలు ఆలోచించి నిష్పక్షపాతంగా సరైన నిర్ణయం తీసుకొని అందరికీ న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నామని తెలిపారు.

# మల్లన్న సన్నిధిలో ఏపీ హైకోర్టు జడ్జి



**శ్రీశైలం, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** శ్రీశైల మల్లన్న సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి వి.శ్రీనివాసరావు దంపతులు సోమవారం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.శ్రీనివాసరావు పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వీరికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వేదాశీర్వచనంతో శేషవస్త్రం, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవారి జ్ఞాపిక అందజేశారు.

# పెద్ద అంబర్ పేట్.. కాంట్రాక్టర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ కాంట్రాక్ట్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో పెద్దఅంబర్ పేట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేను అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు యంజాల సంజీవ, ఉపాధ్యక్షులు రవీందర్, తోట విజయేందర్ యాదవ్ ప్రధాన కార్యదర్శి విక్రమ్ బాబు, జాయింట్ సెక్రటరీ దేశారం మహేష్ గౌడ్, పండుగల రమేష్, ట్రెజరర్ సోమగోని రమేష్ గౌడ్ అడ్వైజర్ పోలేపల్లి రాజు, కార్యవర్గ సభ్యులు లింగస్వామి సందీప్, స్వామి శివరాజ్ సింగ్, లక్ష్మణ్, ప్రవీణ్, గంజి నారాయణ, కరుణ్ కుమార్ అఖిల్ తదితరులు కలిశారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణంపై జిల్లా స్థాయి సమావేశం

### జిల్లా పి సి సి అబ్జర్వర్లు శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బత్తిన శ్రీనివాసరావు



**వరంగల్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులతో ముఖ్య నాయకులతో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బత్తిన శ్రీనివాసరావులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఖాళీగా ఉన్న అన్ని కార్పొరేషన్ సంస్థలకు అభ్యర్థులను ఖరారు చేయనున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సోమవారం జిల్లా స్థాయి సమావేశంలో మండల, పట్టణ, బ్లాక్ స్థాయి కమిటీలకు సుమారు 5గురి పేర్లతో ప్రతిపాదనలు పంపాలని, అట్టివారు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే వారిని సూచించాలని, పార్టీ పదవులలో ఉండి పార్టీ కోసం పనిచేయాలని, పని చేయలేనివారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని కోరారు.అనంతరం రాష్ట్ర జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంపై సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వైరా శాసనసభ్యులు రాష్ట్ర చేనేత చైర్మన్ రాష్ట్ర గుడ్డంగుల సంస్థ చైర్మన్, జిల్లా అనుబంధ సంఘం అధ్యక్షులు జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, డిప్యూటీ మేయర్,రాష్ట్ర ఓ బి సి నాయకులు, పి సి సి సభ్యులు, బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నగర కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు లేని సమాజమే లక్ష్యం

### భూ భారతి దేశానికే రోల్ మోడల్

### రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ



**సంగారెడ్డి, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** భూ సమస్యలు లేని రాష్ట్ర%శీ%గా తీర్చి దిద్దటమే లక్ష్యమని రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం హత్నూర మండలం లోని మంగపూర్ గ్రామం లోని ప్రైవేటు ఫంక్షన్లో భూభారతి అవగాహన సదస్సుకు, అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మెదక్ ఎంపీ రఘు నందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లతో కలసి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి భూ భారతి చట్టం అవగాహన సదస్సును ప్రారంభించి మాట్లాడుతూ భూ భారతి, నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు..అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు.రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు.భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ దేశంలో తీవ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలన్నారు. తీవ్ర వాదుల దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. భూ భారతి చట్టంలో రైతులకు చట్టాలపై అవగాహన కల్పించి, భూ సమస్యలు లేకుండా చూడాలన్నారు. దేశంలో 5 కోట్ల కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిలో 3 కోట్ల వరకు భూ సంబంధిత కేసులే ఉన్నాయన్నారు. అనంతరం టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం ఎంతో అనుభవజ్ఞులతో తయారు చేశారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు.ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, అదనపు కలెక్టర్ మాధురి, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, తాసిల్దార్ పర్వీన్ షేక్, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతన్నల ధర్నా

### సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్



**వలిగొండ, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోతుకుంట ఐకెపి కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల ఇబ్బందులను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం లోతుకుంటకు చెందిన రైతులు నిల్వ ఉన్న దాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండ భువనగిరి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతులకు మద్దతుగా పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం ప్రారంభం చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అకాల వర్షం వల్ల రైతన్నలు నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రభుత్వం వెంటనే కొనుగోలను ప్రారంభించి రైతుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా హమాలీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఏర్పడుతున్నాయని వెంటనే హమాలీల కొరతను నివారించాలని లారీల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కలుకూరి రామచందర్, వలిగొండ పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య,రైతులు రాచకొండ కిష్టయ్య,శీల పాండు,తోటకూరి ఇస్తారి,రాచకొండ సత్తయ్య, సంకబుడ్డి శ్రీను, సాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభ విజయవంతం పట్ల నామ కృతజ్ఞతలు



**ఖమ్మం, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** వరంగల్ ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రజల మద్దతుతో విజయవంతం అయ్యిందని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది తరలివచ్చి పాల్గొనడం బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించిందన్నారు.పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు దిశా నిర్దేశ్యం ఈ సభలో చెప్పిన మాటలు ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి పది ఏళ్ల బీఆర్ఎస్ పాలన ద్వారా రాష్ట్రాభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన చరిత్రాత్మక కృషిని ఈ సభ ద్వారా గుర్తు చేసుకోవటం జరిగింది అన్నారు. ఈ సభ విజయానికి కారణమైన ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు మరి ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ శ్రేణులకు నామ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సభ విజయవంతం కావడమే కాదు, భవిష్యత్తులో బీఆర్ఎస్ నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రతి ఒక్కరి అభిలాష స్పష్టమైందని సభ విజయవంతానికి శ్రమించిన బీఆర్ఎస్ నాయకులు, జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు పని చేసిన కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, యువజన విభాగం, అన్ని అనుబంధ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రజల ఆశయాలను నెరవేర్చడమే బీఆర్ఎస్ లక్ష్యమని ప్రజల అభిమానం తో మరింత బాధ్యతాయుతంగా ముందుకు సాగుతామన్నారు.

# నీర్నముల గ్రామ అభివృద్ధి కోసం వినతిపత్రం



**రామన్నపేట, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామం గ్రామ ప్రజల సౌకర్యార్థం ఉపయోగపడే రెండు మంచిది ట్యాంకుల పైకి వెళ్లే నిచ్చెనలు శిథిల అవస్థలో ఉన్న వాటి స్థానంలో నూతన నిత్యం ఏర్పాటు చేయాలని నీర్నముల నుండి కొత్తగూడెం లక్ష్మం పురం వెళ్లే దారిలో ఆసిఫ్ సహర్ కాల్వపై (ఆలాద్రి)నూతన బ్రిడ్జి నిర్మించి నీర్నముల గ్రామం నుండి కొత్తగూడెం వరకు బీ.టి రోడ్డును ఏర్పాటు చేయాలని తలుపుల అవతలి భూములకు వెళ్లే రైతన్ననికి అనువుగా తలుపులు వద్ద నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని నీర్నముల రామన్నపేట మధ్యలో ఉన్న కుమ్మరి కుంటకు రోడ్డు ఇరువైపులా రక్షణ కూడా నిర్మించి ప్రమాదం జరుగుతున్న చూడాలని సిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం వద్ద నూతన భవనం నిర్మించి లైబ్రరీని ఏర్పాటు చేయాలని శిథిలావస్థలో ఉన్న హాస్పటల్ స్థానంలో నూతన నిర్మించి ప్రజలకు వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్ మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ సిపిఎం శాఖ కార్యదర్శి నాగటి అంజయ్య సీనియర్ నాయకులు బండ జగన్మోహన్ రెడ్డి నేమనంది లింగయ్య నాగడి లక్ష్మణ్ పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 12 కోట్లతో ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్

### నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన పటాన్‌చెరు ఎమ్మెల్యే



**పటాన్‌చెరు, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** పెరుగుతున్న జనాభాకు అణుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరువు పట్టణంలో 12 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో 12 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా పటాన్చెరువు పట్టణంలో ఇండోర్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. పాశమైలారం నుండి నేరుగా నూతన సబ్ స్టేషన్ కి ప్రత్యేక లైను వేయడంతో పాటు పటాన్చెరు, రామచంద్రాపురం పట్టణాలకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ లో 100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 132 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి, విద్యుత్ శాఖ ఏడిఇ లు సంజీవ్, నాగరాజు, రవికాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నివర్తి దేవ్, అంతిరెడ్డి, అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, షకీల్, ఐలేష్, హమీద్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ




**చేవెళ్ల, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అనెక్స్ గ్లాస్ కంపెనీ దగ్గర మండల ప్రధాన కార్యదర్శి డప్పు శివయ్య అధ్యక్షతన 139వ మే డేకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ హాజరై మే డేకు సంబంధించిన గోడ పత్రికను కార్మికులతో కలిసి విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై దాడు మొదలు పెట్టారని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయాన్ని చేశారు. అని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులు ఐక్యమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని 139వ మే డేను ఘనంగా నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. 8 గంటల పని దినాలను సాధించుకున్న రోజును మేడేగా జరుపుకుంటామని ఇది కార్మికుల పండుగ అని నాలుగు కోట్లు అమల్లోకి రావడం వల్ల 8 గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానము కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి వచ్చిందని దీనివల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లాస్ కంపెనీ కార్మికులు పురుషోత్తం శేఖర్ ఇంద్రారెడ్డి నరసింహులు ఐలయ్య లింగం గౌడ్ సురేష్ రమేష్ శ్రీకాంత్ అభి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో దోమల మందు పిచికారి



**చింతూరు, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిజన గ్రామాలైన తులసిపాక బొడ్రాయిగూడెం, రామన్న పాలెం ఐఆర్ఎస్ 5 శాతం ఏసీమ్. స్ప్రేయింగ్ చేయించడం జరిగింది. ఈ దోమల మందు పిచికారి కార్యక్రమము లో మేడికల్ ఆఫీసర్ డాక్టర్.వి.నిఖిల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని. దోమతేరలు వాడాలని కోరారు.దోమల మందు పిచికారి ఇంటి లోపల బయట మూలలలో చేయించాలని కోరారు.కొట్టించిన వెంటనే గదులను కడగ రాదన్నారు.మట్టిగోడలను అలకరాదని గ్రామ వాసులకు తెలియజేయడం జరిగింది. ప్రతి ఇంటిలో దోమల మందు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్.వి.నిఖిల్ సూపర్వైజర్ హెల్త్ అసిస్టెంట్ ఆశాలు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో భూ భారతిపై అవగాహన సదస్సు

### హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**అశ్వారావుపేట, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** భూ భారతి చట్టంలో ప్రతీ భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధరణిలా ఇది నాలుగు గోడల మధ్య తెచ్చిన స్వార్ధ పూరిత చట్టం కాదని రైతులకు భూ భారతి చట్టం శ్రీరామ రక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి-2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ఈ చట్టం చేసేముందు రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఆ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని రైతులకు శ్రీరామరక్షలా నిలిచే విధంగా భూభారతి-2025 చట్టాన్ని రూపొందించామని తెలిపారు. గతంలో నాలుగు గోడల మధ్య స్వార్ధపూరితంగా తయారుచేసిన ధరణి చట్టానికి మూడేళ్లు గడిచినా నియమనిబంధనలు రూపొందించలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో తొలివిడత ప్రయోగాత్మకంగా అమలు చేసి అన్ని వివరాలు, దరఖాస్తులు సేకరిస్తున్నామని, జూన్ 2 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించి, అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పట్టాలుగా అందజేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు వివరించారు. భూ యజమానులకు న్యాయం జరిగేలా తహశీల్దార్ మొదలు కొని సీసీఎల్ఎ వరకు ఐదంచెల వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. సీసీఎల్ఎ వద్ద కూడా న్యాయం జరగలేదని భావిస్తే ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చున్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైనన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వచ్చేనెల 10వ తేదీకల్లా రెవెన్యూ ,గ్రామ పరిపాలనా ధికారులు ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తప్పుచేసే అధికారులపై చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. గతంలో రైతు బంధు కోసం గులాబీ రంగు కార్యకర్తలకు భూమి లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని, సక్రమంకాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు మరిన్ని సేవలు అందేలా రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపడేలా చూస్తామని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



రైల్వే కోడూరు మండలంలోని భూ సమస్యలకు త్వరగా పరిష్కారం కనుగొనాలని రైల్వే కోడూరు మండల రెవెన్యూ అధికారిణి మహబూబ్ చాంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం రైల్వే కోడూరులో ఆమె మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని భూ సమస్యలపై వెంటనే నివేదికలు మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

*-రైల్వే కోడూరు, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):*

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ తమలపాకుల హేమలత



**మహేశ్వరం, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** కాశ్మీర్ లోని పహల్గాంలో హిందువులపై జరిగిన మారణకాండ అత్యంత హేయమైన చర్య అని దాడికి పాల్పడి పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ తమలపాకుల హేమలత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలను చంపడం ఉగ్రవాదుల పిరికిపంద చర్య అని అన్నారు. జమ్ము కాశ్మీర్ ప్రశాంత వాతావరణం ఏర్పడే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. మరోసారి ఉగ్రవాదులు దాడి చేయకుండా నిఘా వ్యవస్థను పెంచి పోలీసులను అప్రమత్తం చేసి ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి ప్రశాంత వాతావరణం ఉండే విధంగా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మించాలని కోరారు. ఉగ్రవాదుల చేతిలో మరణించిన కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పోలీసుల అదుపులో బంగ్లా దేశస్థుడు



**ఘట్ కేసర్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** బంగ్లాదేశీయుడిని అదుపులోకి తీసుకున్న పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన కథను ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చౌదరిగూడలోని వెంకట సాయి, ప్రేమ్ నగర్ (మక్త) లోని ప్లాట్ నెంబర్ 36 లో బంగ్లాదేశ్ కు చెందిన ఎండి రసేల్ (31) నివాసం ఉంటున్నాడని సమాచారం రావడంతో ఆదివారం ఎస్ఐ శివరామకృష్ణ సిబ్బందితో కలిసి అతని ఆచూకీ తెలుసుకొని, అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని దగ్గర ఉన్న ఓటర్ కార్డు, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్ రెండు సెల్ ఫోన్లు స్వాధీనం పోలీసులు తెలిపారు. రసేల్ స్థానికంగా ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేసినట్లు వారు వివరించారు. నిందితుడుపై ఫారినర్స్ యాక్టు కింద కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు వారు వివరించారు.

## స్వర్ణకారులను ఆదుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం

### మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య



**ముస్తాబాద్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో జగదాంబ జ్యూవెలరీ మాల్ కు అనుమతి ఇవ్వొద్దని స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్తాబాద్ పట్టణ స్వర్ణకారులు ఉపాధి లేక నానా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాజస్థాన్ కు చెందిన వ్యాపారస్తులు జువెలరీ మాల్ ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ మాల్ ప్రారంభమైతే మా కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కావున దయచేసి ఇలాంటి పెద్ద మాల్ కు అనుమతి ఇవ్వద్దని స్వర్ణకారులమంతా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తూ కుల వృత్తులు చేసే వారిని ప్రభుత్వమే ఉపాధి కల్పించి ఆదుకునే విదంగా మాకు సహకారం అందించాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు.గత 15 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తూ మండలంలోని ప్రభుత్వ అధికారులకు కూడా విషయం తెలిపినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, స్వర్ణకారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో సిపిఎం పాదయాత్ర విజయవంతం

**భువనగిరి, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరి జిల్లా సిపిఎం ఆఫీసు నుండి చేపట్టిన పాదయాత్ర- కలెక్టరేట్ మహాధర్నా మండుటెండను సైతం లెక్క చేయకుండా వందలాది మంది కార్యకర్తలు పాల్గొనడంతో విజయవంతమయింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ పాలకులు ఎందరో మారిన పాలన తీరు మాత్రం మారడం లేదని జిల్లాలో అనేక ప్రజా సమస్యలపై సమగ్రమైన ప్రణాళిక లేక అనేక సమస్యలు నేటికీ పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన సమస్యలను ఏళ్ల తరబడి నాన్చుతున్న వైఖరి జిల్లాలో కొనసాగుతుందని విమర్శించారు. జిల్లా ప్రజలను సాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తున్న పాలకులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేకపోవడంతో బస్వాపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న నేటికీ పూర్తి చేయలేకపోయారన్నారు. మూసి జల కాలుష్యంతో ప్రజల బ్రతుకులు ఆగమవుతున్న ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేకపోయారని సిపిఎం చేపట్టిన అనేక ప్రజా ఆందోళనల వల్ల మంజూరైన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు,గంధ మల్ల రిజర్వాయర్ పనులు నిర్ణిత గడువులోపు పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. నవాబుపేట రిజర్వాయర్ నుండి రావలసిన దేవాదులు నీటికి మోక్షం ఎప్పుడు వస్తుందో, ప్రజలు ఎదురుచూస్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతానికి సాగునీరు అందించే బునాది




గాని కాలువ, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువల పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో పాలకుల దగ్గర సమాధానం లేదన్నారు. 2006లో ప్రారంభమైన బునాది గాని కాలువ నేటికీ పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించే చిత్తశుద్ధి పాలకులకు లేకుండా పోయిందన్నారు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న ఎయిమ్స్ పనులు ఇంకా పెండింగ్ లోనే ఉండి ఈ ప్రాంత ప్రజలకు పూర్తయి వైద్యం అందించలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి అద్వాన స్థితిలో ఉండడంతో ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తేవడంలో గత నేటి పాలకుల చేతగానితనం కనిపిస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో కనీసం డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయలేని అసమర్ధ ప్రజా ప్రతినిధులను గెలిపించడం ప్రజలు చేసుకున్న పాపం అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కేంద్ర బిజెపి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఏటాకోటి ఉద్యోగాలు ఇస్తానన్న బిజెపి నినాదం అభాసు పాలయిందని నిరుద్యోగ భృతి కనీస మద్దతు ధర ధరలు తగ్గింపు దారిద్ర నిర్మూలన లాంటి కేంద్ర బీజేపీ మాటలు నీటి మూటలుగా మిగిలి పోయాయి అన్నారు. మరోపక్క ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు మత రాజకీయాలకు ఆద్యం పోస్తున్నారని ఇచ్చిన హామీలను అమలు చేయలేని బిజెపి పాలనకు చరమ గీతం పాడుకుంటే దేశం అధోగతి పాలవుతుందని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన మాటలు కోటలు దాటుతున్న కాళ్లు తంగేళ్లు దాటడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే గత పాలకులకు పట్టిన గతి పట్టక మానదని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను రాజకీయాలకతీతంగా ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పథకంగా మార్చొద్దని జిల్లాలో ఆ రకంగా వ్యవహరిస్తే సహించేది లేదని ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కు 24 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ వ్యవహరించగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, వివిధ ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు, వివిధ మండలాల సిపిఎం నాయకులు, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో.. ఆకుల సౌజన్యకు పి హెచ్ డి



**పటాన్ చెరు, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఆకుల సౌజన్యను పీహెచ్డీ వరించింది. 'బయోఇన్ఫర్మేటిక్స్ మెథడాలజీ, ఇన్ విట్రో ఫార్మకోలాజికల్, ఇన్ వివో టాక్సికాలజికల్ మూల్యాంకనం ద్వారా క్యాన్సర్ వ్యతిరేక సీసం గుర్తింపుపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సౌజన్య అధ్యయనం క్యాన్సర్ చికిత్స క్లిష్టమైన ప్రపంచ సవాలును పరిష్కరిస్తుందన్నారు. అధిక విషపూరితం, ఉద్భవిస్తున్న ఔషధ నిరోధకత వంటి ప్రస్తుత చికిత్సల పరిమితులను గుర్తించి, ఆమె అధ్యయనం ఇంటిగ్రేటెడ్ ఇన్-సిలికో, ఇన్-విట్రో విధానం ద్వారా నూతన యాంటీ కాన్సర్ సమ్మేళనాల గుర్తింపు, మూల్యాంకనంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఈ పరిశోధన 2-బ్యూటైల్-3-(3,5-డయోడో-4-హైడ్రాక్సీబెంజాయిల్) బెంజోఫ్యూరాన్ ఆశాజనకమైన క్యాన్సర్ వ్యతిరేక సామర్థ్యాన్ని ప్రధానంగా సూచిస్తుందన్నారు. తక్కువ విషపూరితం, బలమైన కణ మరణం (అపోప్టోటిక్) కార్యకలాపాలను ప్రదర్శిస్తుంది, మరింత ప్రభావవంతమైన, సురక్షితమైన చికిత్సల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తోందని తెలిపారు. డాక్టర్ సౌజన్య సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ సౌజన్య విజయం అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందని తెలిపారు.

## జీవనం పేద ప్రజలకు.. మరణం వైద్య పరిశోధనలకు

- ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలకు దేహాన్ని ఇచ్చిన సిపిఎం నేత
- చరిత్ర సృష్టించిన కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు



**ఖమ్మం, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** జీవితాంతం శ్రమ జీవులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు తన మరణాంతరం దేహాన్ని కూడా సమాజానికి అంకితం చేసి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారు. కమ్యునిస్టుల జీవితమే కాదు మరణం కూడా సమాజానికి ఉపయోగపడుతుందని సంక్రాంతి మధుసూదన్ రావు నిరూపించారు. ఖమ్మం జిల్లా సిపిఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు కొణిజర్ల మండలం లాలాపురం గ్రామానికి చెందిన కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు గుండెపోటుతో మరణించిన విషయం విదితమే. జీవితం పేద ప్రజలకు, మరణించిన తర్వాత దేహం వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడాలి అనే తన కోరిక మేరకు ఖమ్మం గవర్నమెంట్ వైద్య కళాశాలకు అందజేశారు. ఆదివారం సాయంత్రం సిపిఐ(ఎం) లాలాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంతిమ యాత్ర నిర్వహించారు. బరువెక్కిన హృదయంతో వందల సంఖ్యలో మహిళలు, అభిమానులు లాలాపురం నుంచి పల్లిపాడు వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. పల్లిపాడు నుంచి ఖమ్మం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు. పార్టీలకు అతీతంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ ప్రాంతాలనుంచి వందల సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు కు అంతిమ వీడ్కోలు పలికారు. సోమవారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజారావు, అటామిక్ హెడ్ చండి ప్రియ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నారగాని రాంప్రసాద్ సమక్షంలో అమరజీవి సంక్రాంతి మధుసూదన్ రావు కుమారుడు సంక్రాంతి రవికుమార్, నామ వెంకటేశ్వరరావు సిపిఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు కళ్యాణ వెంకటేశ్వరరావు, పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు ఆధ్వర్యంలో భౌతికకాయాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలకు అందజేశారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలకు దేహాన్ని ఇచ్చిన మొట్టమొదటి సిపిఐ(ఎం) నేతగా కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి కన్నెగంటి వెంకటయ్య, సిఐటియూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, లాలాపురం మాజీ సర్పంచ్ సంక్రాంతి చంద్రశేఖర్, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు తాటిపల్లి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం




**పలమనేరు, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** పలమనేరు పట్టణంలో జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మొదట అంబేద్కర్ సర్కిల్ నుండి బ్యానర్ పట్టుకొని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను ఊరేగించి స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సందర్భంగా మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు డి.వి, మునిరత్నం, జిల్లా యూత్ ప్రెసిడెంట్ సోమ రాజు మహిళా నాయకులు చంద్రకళ, సరస్వతి మాట్లాడుతూ భారతదేశం శాంతి యుతానికి మారుపేరని అలాంటి దేశం నుండి పాకిస్తాన్ కు వచ్చిన యాత్రికులపై మానవత్వం లేని ఉగ్రవాదులు విచక్షణారహితంగా దాడి చేసి కాల్చి చంపడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. కాశ్మీర్ నుండి భారతదేశానికి వచ్చిన వ్యక్తులనకు ఏ విధంగా రక్షణ కల్పించి చూసుకుంటున్నామో భారత సంస్కృతిని చూసి నరరూప రాక్షసులు తెలుసుకోవలసింది ఎంతైనా ఉందన్నారు. ఉగ్రదాడి జరిగిన తర్వాత కాశ్మీర్ రక్షణ శాఖ మంత్రి మూడు దేశాలను ఉదాహరిస్తూ 30 ఏళ్లుగా ఉగ్రవాదన్ని పెంచి పోషిస్తున్నామని ప్రకటన ఇవ్వడం వారి చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. ఈ నెల 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం వద్ద దాడి చేసిన ఉగ్రవాదులను నామరూపాలు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ కార్యదర్శి మణి, గుర్రం సుబ్రహ్మణ్యం, శాంతిని కోరుకునే దేశ వ్యక్తులపై దాడి చేసి చంపిన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు దీటైన సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సాంబశివ, ఆనంద్, శ్రీనివాసులు, ముని, శివ, మురళి, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో మెరిసిన సంగారెడ్డి క్రీడాకారులు



**సంగారెడ్డిం, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** సిరిసిల్ల పట్టణంలో 26, 27, 28 తేదీల్లో పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మూడవ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్, సబ్ జూనియర్ వూషు కరాటే ఛాంపియన్‌షిప్ రెండవ ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ వూషు కరాటే ఛాంపియన్‌షిప్ లో సిరిసిల్ల జిల్లాకు చెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారని.ఉమ్మడి మెదక్ జిల్లా కరాటే సెక్రటరీ చవాన్ చందన్ కుమార్ పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్‌లో పాల్గొని 4 స్వర్ణ పతకాలు, 3 రజత పతకాలు, 5 కాంస్య పతకాలు గెలుచుకొని జిల్లాకి గర్వకారణంగా నిలిచారన్నారు. పతకాలు సాధించిన క్రీడా కారులు, ఎం.సాయి గణేష్ స్వర్ణ పతకం పి.పూజా - స్వర్ణ పతకంఎన్. రవితేజ - స్వర్ణ పతకం వై.వి.సంవితారెడ్డి కాశవారెడ్డి స్వర్ణ పతకంచవాన్ చందర్ సర్ - రజత పతకం జే.ప్రణయ్ సాయి - రజత పతకం వి.-ఉదయ్ - రజత పతకం పి.జయవర్ధన్ - కాంస్య పతకం ఎం.బిందు ప్రియ కాంస్య పతకం ఎం.యశ్వంత్ కాంస్య పతకంకె. యోగేంద్ర - కాంస్య పతకం ఈ విజయం నేపథ్యంలో, వూషు అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రాధ్యక్షులు, కార్యదర్శులు ఉమర్ సతీష్ సాగర్ అభినందనలు తెలిపారు. అలాగే, జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ కూడా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## చిట్వేలులో నేడు త్రాగునీటి సరఫరా బంద్



**చిట్వేలి, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** చిట్వేలి గ్రామ పంచాయతీ లోని మెయిన్ రోడ్డు మారమ్మ దేవాలయం దగ్గర త్రాగునిటీ పైపులైన్ పగిలిపోయింది. కావున పైపులైన్ మరమ్మతు చేయుట కోసం మంగళవారం అన్ని త్రాగునీటీ మోటార్లు 11:00 గంటల వరకు నిలిపివేయడం జరుగుతుందని చిట్వేలు పంచాయితీ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి 7:00 గంటల వరకు త్రాగు నీరు వస్తాయి. ప్రజలు తమకు సరిపడా నీరును తమరి ఇంటి వద్ద నిల్వ చేసుకొవాలని ఆయన కోరారు.

## గొర్రెలను దొంగతనం చేసిన దుండగులను శిక్షించాలి


### గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల జేఏసీ ప్రధాన కార్యదర్శి



**కరీంనగర్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** రంగారెడ్డి అబ్దుల్లాపూర్ మేట్ మండలం కోహెడల్లో గొర్రెల మంద వద్ద 30 గొర్రెల దొంగతనానికి పాల్పడిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని తెలంగాణ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందబోయిన ప్రసాద్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కోహెడ గ్రామంలో గొర్ల మంద వద్ద యువకుడి పై దాడి జరిగిన సంఘటన చాలా బాధాకరమన్నారు. గొర్రెలకాపరి పై దాడి చేసిన దుండగలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.గొర్ల మంద వద్ద కాపలాగా ఉన్న వ్యక్తిపై దాడి చేయడం బాధాకరమన్నారు. గొర్రెల కాపరులు తమ చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలలో అనుమానస్పదంగా తిరిగే వ్యక్తులపై అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.గొర్రెల కాపరులు రాత్రివేళ తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. రాష్ట్రంలో రోజురోజుకు గొర్రెల కాపరులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. గొర్రెల కాపర్లపై దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## పదేళ్లు నమ్మిన ప్రజలను మోసం చేసిన కేసీఆర్

### బీజేవైం చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు క్రిష్ణ మోహన్



**చేవెళ్ల, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలను పట్టించుకొని కేసీఆర్ వరంగల్ సభలో నీతులు మాట్లాడితే ఇంకా ప్రజలు నమ్మే స్థితిలో లేరని చేవెళ్ల మండల బీజేవైం ఉపాధ్యక్షులు క్రిష్ణమోహన్ అన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలు విన్న తరువాత అధికారం పోయిన భ్రమలో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి పదేళ్లు ప్రజలను అన్ని రంగాల్లో మోసం చేసి ఇంకా కాకమ్మ కథలు చెబితే ప్రజలు నమ్మరు కేసీఆర్ అంటూ విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన ప్రధాన హామీలు ఎందుకు నెరవేర్చలేదో వాటి గురించి మాట్లాడలేదు అని ఎద్దేవా చేశారు. పదేళ్ల మీ పాలన పట్ల ప్రజలకు బేజారయి గద్దె దించారని గుర్తు చేశారు. మళ్ళీ అధికారంలోకి రావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న బీఆర్ఎస్ ఆశలు పగటి కలలు మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరుల కుటుంబాలను మరచి పోయారని అన్నారు. వాళ్ళకు ఏం చేశారని ప్రశ్నించారు.



ఇండియన్ మెడికల్ పార్లమెంటేరియన్స్ ఫోరమ్ జాయింట్ కన్వీనర్‌గా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని భారత ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, ఇండియన్ మెడికల్ పార్లమెంటరియన్స్ ఫోరమ్ చైర్ ఫర్సన్ జగత్ ప్రకాష్ నడ్డా ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

– న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):

## గంజాయి ముద్దాయిలకు... పది సంవత్సరాల జైలు, లక్ష జరిమానా

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** చీడికాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 2015 డిసెంబర్ 28 న నమోదైన గంజాయి కేసులో నిందితులు జాజిమొగ్గల సంతోష్, గెంజి మరిడి బాబు, జాజిమొగ్గల దేముడు పై చోడవరం 9వ అదనపు సెషన్స్ జడ్జ్ రత్నకుమార్ ఒకరికి 10 ఏళ్ళు శిక్ష, లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం తెలిపారు.ఒకవేళ జరిమానా కట్టని యెడల మరో రెండున్నర ఏళ్ళ సాధారణ శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారన్నారు.

## శామీర్ పేట పోలీస్ స్టేషన్ పై ఏసీబీ దాడులు

### లంచం తీసుకుంటు ఎసిబికి పట్టుబడ్డ ఎస్ ఐ పరశురామ్



**శామీర్‌పేట, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వివరాలను మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఓ చీటింగ్ కేసులో ఫిర్యాదు దారుడు, అతని కార్యకర్తను తప్పించేందుకు శామీర్ పేట్ ఎస్ఐ పరశురామ్ నాయక్ 2 లక్షలు లంచం డిమాండ్ చేశాడని తెలిపారు. దీంతో ఫిర్యాదు దారుడు ఈ నెల 23వ తేదీన ఏసీబీ అధికారులను ఆశ్రయించారని చెప్పారు. అప్పటికే 21వ తేదీన 2 లక్షల రూపాయలు లంచం తీసుకున్నాడని శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పరశురామ్ కారులో ఇవ్వగా మరో సారి ఫోన్ చేసి అదనంగా మరో 25 వేలు కావాలని డిమాండ్ చేయగా ఫిర్యాదుదారుడు 22 వేల రూపాయలు ఇవ్వడానికి అంగీకరించాడని అన్నారు. సోమవారం మరో 22 వేల రూపాయలు పోలీస్ స్టేషన్ ఇవ్వడానికి లంచం ఇవ్వగా ఎస్ ఐ పరశురామ్ ఆదేశాను సారం పోలీస్ స్టేషన్ లోని చెత్త బుట్టలో వేసి వెళ్ళిపోవాలని ఎస్ఐ ఫిర్యాదు దారుడుకి సూచించారని చెప్పారు. ఎస్ఐ ఆదేశాల మేరకు ఫిర్యాదు దారుడు చెత్త బుట్టలో వేసి వెళ్లిపోగా ఏసీబీ సిటీ రేంజ్ యూనిట్ 2 అధికారులు రెడ్ హ్యాండెడ్ గా ఎస్ఐ పరశురామ్ ను పట్టుకున్నామన్నారు. దీంతో ఎస్ఐ పరశురామ్ పై కేసు నమోదు చేసి ప్రత్యేక న్యాయ మూర్తి ఎదుట హాజరు పరిచారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా లేదా వాట్స్ అప్ నంబర్ 9440446106 సమాచారం అందించాలని ఏసీబీ అధికారులు సూచించారు.

# లంచాల మోజులో ఇరిగేషన్ అధికారులు

- బొమ్మకుంట లో క్వారీలను తలపించేలా అక్రమ తవ్వకాలు
- కొండపాక మండల పరిధిలోని కుంటలు కాలువలు విధ్వంసం
- బావులను తలపించే విధంగా తీసిన గోతులు



**సిద్దిపేట, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలో మట్టి మాఫియా బరితెగించి పెట్రేగిపోతున్నారు. అనుమతులు లేని అక్రమ మట్టి దందా జోరుగా సాగుతున్న,సంబంధిత ఇరిగేషన్ అధికార యంత్రాంగం మాముళ్ల మత్తు వీడక పట్టించు కోవడం లేదు. రాత్రి పగలు తేడా లేకుండా, ట్రాక్టర్లతో చెరువు మట్టిని తోడేస్తూ వెంచర్లకు, పంక్షన్ హాల్ నిర్మాణాలకు, రైతుల పేరు చెప్పి తరలిస్తున్నారు. ట్రాక్టర్ల వేగం తాకిడికి రోడ్లన్నీ ధ్వంసం అయ్యి, దిచక్ర వాహన దారులకు, పాదాచారులకు, ఆటోలు, కార్లు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. అంటే అక్రమ మట్టి యంత్రాలతో ఏ మేరకు కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు,మండలంలో కొండలు గుట్టలు చెరువులు కాలువలు అసైన్డ్ భూములు అనే తేడా లేకుండా తోడేస్తున్నారు మట్టిని. మండల పరిధిలో పదుల సంఖ్యలో ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉండి అక్రమాలను నిలదీసే పేరున్న సంస్థల వ్యక్తులు కూడా చేతివాటం చూపించి అక్రమార్కులకు హస్తం అందిస్తున్నట్లు ప్రజారోపణలు వినిపిస్తున్నాయి. వారు నిజానికి ప్రజా శ్రేయస్సు కోరుతూ ప్రభుత్వానికి వారధిగా నడుచు కోవాలనుకుంటే ఇలాంటి అక్రమాలకు తావివ్వకుండా ప్రజల్లోకి తీసుకెళ్ళేవారని అంటున్నారు పలు యువ జన సంఘాల నాయకులు.అధికారులతో పాటు వీరి అండదండలు కూడా ఎక్కువే కనుక ప్రకృతి సంపదలో భాగమైన చెరువులు, చెరువులో ఉండే మట్టిని పెకిలించి, మొరంను తరలించడంతో ఓ పక్కన భూగర్భ జాలాలు అడుగంటి తాగు, సాగునీరు అందక గోంతెండి, పంటపొలాలు బిటలు వారిపోతుంటే మరో పక్కన అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టి వ్యాపారులు లక్షల రూపాయలు కాజేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ జేబులు నింపుకుంటున్నారు. ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించిన వ్యర్థమేనని ప్రజలు టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులకు సమాచారం అందిస్తే వారుకూడా నోట్ల మాయలో పడి అక్రమార్కుల పంచన చేరి వారు చెప్పిందానికి తానాటే తందాన అంటూ, సంబంధిత అధికారుల నుండి అనుమతులు తీసుకున్నారంటాని ప్రజలకు వివరించడం సిగ్గు చేటుగా ఉండంటున్నారు.

నిబంధనల ప్రకారం ఇచ్చిన అనుమతుల్లో ఉన్న విదంగా మీటర్ లోతు తవ్వకాలు చేపట్టాలి కాని అందుకు భిన్నంగా ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు చేపట్టుతున్నారు. ఇది గమనిస్తున్నా ప్రజలు, చట్టం అక్రమార్కుల చుట్టమా అంటున్నారు. మండల పరిధిలో ఏ గుట్ట చూసిన, ఏ చెరువు చూసిన బావులను తలపించే విదంగా కనిపిస్తున్నాయి. ప్రతి రోజు వందల సంఖ్యలో వాహనాల ద్వారా తవ్విన మట్టిని తరలిస్తుంటే అధికారులెవ్వరు కూడా అటువైపు చూసిన పాపన ఉండరు. ఈ అక్రమ మట్టి తవ్వకాలు గత పదిరోజుల నుండి జోరుగా బొమ్మకుంట చెరువులో అక్రమ మట్టిని తోడుతూ రవాణా చేస్తూ, సొమ్ము చేసుకుంటున్న మట్టి తోడేళ్ల తీరు మరింత ఎక్కువై రాత్రి, పగలు అనే తేడాలేకుండా జోరు పెంచిన విషయం ఇరిగేషన్ అధికారులను మేల్కొలిపే విదంగా సమాచారం అందించిన స్పందించక పోవడం దారుణం.

జిల్లాలో ఎటు చూసినా అక్రమ మట్టి రవాణా జోరుగా సాగుతోంది. అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారు. జిల్లాలోని ప్రధానంగా, కొండపాక మండల పరిధిలోనే మట్టి సూరులు అధికంగా ఉన్నారు. ప్రభుత్వాలు మారిన వారి తీరుమారని వైనం కొండపాక మండలంలో అధికంగా ఉందంటున్న ప్రజలు.

### ఇరిగేషన్ డిఇ వివరణ..

ఇరిగేషన్ అధికారి, డి ఈ మహేష్‌కు ఫోన్ ద్వారా వివరణ కోరగా చెరువు మట్టి అనుమతుల కోసం అర్జీ పెట్టుకున్న విషయం నా దృష్టికి రాలేదు, మండలంలో మా సంబంధిత అధికారి ఏ ఈ భాగ్యలక్ష్మి ఉంటుంది. వారికి తెలుసు ఏదైనా ఉంటె అర్జీని పర్శీలించి సరైన స్థానానికి చేరుకొని అనుమతులు ఇవ్వచ్చునలేదా అనేది చూశాక, నిబంధనల ప్రకారం అర్జీదారునికి కావలసిన మట్టి వివరాలు తెలుసుకున్నాకే మీటర్ లోతుతో పొడవును చూపించి గుర్తు పెడతాము. నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తీసుకొని అనుమతులు రద్దు చేస్తామన్నారు.

# క్వింటాల్ సన్న బియ్యంలో ఒక కిలో పోర్టిఫైడ్ రైస్

### అంబర్ పేట సర్కిల్ లో సన్నబియ్యం పంపిణీకి సర్వం సిద్ధం

### మే ఒకటి నుంచి సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు



**అంబర్‌పేట, ఏప్రిల్ 27(నిఘా న్యూస్):** హైదరాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ అంబర్ పేట సర్కిల్ పరిధిలోని ఆహార భద్రత కార్డుదారులకు మే ఒకటో తేదీ నుంచి సన్న బియ్యం పంపిణీ చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి సర్కిల్ పరిధిలో సన్నబియ్యం పంపిణీ చేయాల్సి ఉండగా జిల్లా పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డు వచ్చింది. దీంతో సన్న బియ్యం పంపిణీ నెల రోజుల పాటు వాయిదా పడింది. ఇటీవల ఎన్నికల కోడ్ ముగియడంతో మే 1వ తేదీ నుంచి అంబర్ పేట సర్కిల్ పరిధిలోని 69 చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికి పౌరసరఫరాల శాఖ గోడౌన్ నుంచి సర్కిల్ పరిధిలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్న బియ్యం బస్తాలు చేరాయి. ఈ క్రమంలోనే సన్న బియ్యం పంపిణీ పై అధికారులు డీలర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహించి వారికి పలు సూచనలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా క్వింటాల్ సన్నబియ్యంలో ఒక కిలో పోర్టిఫైడ్ రైస్ కలుపుతున్నారు. ఈ బియ్యంలో పోషక పదార్థాలు మెండుగా ఉంటాయని, చాలామంది ఇవి ప్లాస్టిక్ బియ్యం అని భ్రమపడి ఏరేస్తుంటారని, అలా చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. ఇవి ఫోర్టిఫైడ్ రైస్ అని ప్లాస్టిక్ రైస్ కాదని, మిల్లెట్స్ తో తయారు చేసిన పోషక విలువలు కలిగిన బియ్యం అని అధికారులు పేర్కొంటున్నారు. క్వింటాల్ సన్నబియ్యంలో కిలో ఫోర్టిఫైడ్ రైస్ కలపడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని, ఈ మేరకు ప్రజలకు అవగాహన కూడా కలిగిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే చౌక ధరల దుకాణాలకు చేరిన సన్నబియ్యం బస్తాల్లో ఫోర్టిఫైడ్ రైస్ కలిపి పంపిణీకి సిద్ధంగా ఉంచారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**రైల్వేకోడూరు, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** కోడూరు మండలం గుండాలలేరు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది కోడూరు నుంచి రాజంపేట వెళ్తున్న ఆటోను కడప నుంచి తిరుపతికి వెళ్తున్న లారీ డీ కొనడంతో ఆటోలోని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్‌లో కూచిపూడి నృత్యం

### వరల్డ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాలతో ఘనంగా విజయోత్సవ సభ




**హైదరాబాద్, ఏప్రిల్ 28 (నిఘా న్యూస్):** గత డిసెంబరు 24న నగరంలోని బాలయోగి స్టేడియంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 400మంది కూచిపూడి నాట్యగురువులు తమ 4218 మంది కూచిపూడి శిష్య కళాకారులతో ఒకేసారి అంతా కలిసి ఏకధాటిగా 15 నిముషాలు కూచిపూడి జనుత శబ్దం అంశాన్ని గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, భారత్ ఆర్ట్స్ అకాడమీ పేరును గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదుచేసిన ఒరిజినల్స్ ఇటీవలే అందుకున్న సందర్భంగా బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా.దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత్ ఆర్ట్స్ అకాడెమీ అధ్యక్ష కార్యదర్శులు లయన్ డా.కె.వి.రమణారావు, లలితారావుల నిర్వహణలో ఆనాటి రికార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న కూచిపూడి కళాకారులు, నాట్య గురువులతో విజయోత్సవ సభ నిర్వహించి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు కాల్వ సుజాత, కోలేటి దామోదరుప్తా. డా.వసుమర్తి శేషుబాబు, పసుమర్తి వెంకటేశ్వర శర్మ, జ్యోతిరెడ్డి, పసుమర్తి శ్రీనివాసశర్మ, చింతా శివ ఆదినారాయణ తదితరుల చేతులమీదుగా గురువులకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ జ్ఞాపికలు, కళాకారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

## కుప్పం మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన సెల్వరాజ్

### శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ



కుప్పం, ఏప్రిల్ 28(నిఘా న్యూస్): కుప్పం మున్సిపల్ చైర్మన్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో చైర్మన్ గా ఎన్నికైన సెల్వరాజ్ కు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. సోమవారం ఢిల్లీ నుంచి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం పనిచేసే వారికి తెలుగు దేశం పార్టీ సముచిత స్థానం కల్పించి, గౌరవిస్తుంది అనడానికి ఇదో నిదర్శనం అన్నారాయన బీసీ వర్గానికి చెందిన సెల్వరాజ్. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో కుప్పం పట్టణ అభివృద్ధికి కృషి చేసి, ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఆయనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా ప్రజలకు సేవలందించి, మున్సిపల్ చైర్మన్ పదవికి వన్నె తీసుకు రావాలన్నారు.

# జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్‌లో లంచాల రాజ్యం

- ఆన్ లైన్ పక్కనపెట్టి నేరుగా డబ్బులు తీసుకుంటున్న కోచ్ లు, సిబ్బంది
- ఈత నేర్పించడానికి అదనంగా రెండు వేల లంచం

**హైదరాబాద్, ఏప్రిల్ 28(నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్విమ్మింగ్ పూల్‌లలో అవినీతి రాజ్యమేలుతుందనే ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత వేసవికాలం నగర వాసులు స్విమ్మింగ్ పుల్‌లలో ఈత కొట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. పిల్లలు స్విమ్మింగ్ పుల్‌లలో ఈత నేర్చుకుంటే, పెద్దలు చల్లటి నీటిలో ఈత కొడుతూ సేద తీరుతారు. ఇదే అదనుగా స్విమ్మింగ్ పుల్‌లలో పనిచేస్తున్న కోచ్‌లు, అక్కడ పని చేసే కార్మికులు ఈత నేర్చుకోవడానికి వచ్చే వారి వద్ద అక్రమంగా డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో విజయ్ నగర్ కాలనీ, గోల్కొండ, సనత్ నగర్, అమీర్ పేట్, అంబర్ పేట్, సికింద్రాబాద్, మొగల్ పురా, చందులాల్ బారాదారి తదితర ప్రాంతాల్లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆధునాతన స్విమ్మింగ్ పూల్‌లు కొనసాగుతున్నాయి. ఈ స్విమ్మింగ్ పూల్ లలో ఒక ఇన్ ఛార్జ్ తో పాటు ఐదారు మంది వరకు ఔట్సోర్సింగ్ స్విమ్మింగ్ కోచ్ లు, 8 మంది వరకు కార్మికులు పనిచేస్తున్నారు. జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం స్విమ్మింగ్ పూల్ లలో ఈత కొట్టడానికి, ఈత నేర్చుకోవడానికి వచ్చేవారు ఆన్ లైన్ ద్వారా జిహెచ్ఎంసికి నెలకు 500 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. సదరు వ్యక్తులు ఆన్ లైన్ రసీదు చూపించి ఉదయం ఐదు గంటల నుంచి 11 వరకు, సాయంత్రం మూడు గంటల నుంచి ఏడు గంటల వరకు ఇక్కడ ఈత కొట్టడం ఈత నేర్చుకోవడం చేయవచ్చు. నిబంధన ప్రకారం స్విమ్మింగ్ పుల్‌లలో గంటకు 50మంది చొప్పున స్విమ్మింగ్ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే కొన్ని జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూలలో కోచ్‌లు, అక్కడ పని చేసే కార్మికులు పౌరుల నుండి నేరుగా డబ్బులు తీసుకుని గంటకు మరో 20 మందిని అదనంగా స్విమ్మింగ్ చేయడానికి అనుమతిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి కొంతమంది కోచ్‌లు, సిబ్బంది ఒక్కొక్కరి వద్ద 700 రూపాయల చొప్పున తీసుకొని స్విమ్మింగ్ చేయడానికి అక్రమంగా అనుమతిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అదేవిధంగా పిల్లలకు, పెద్దలకు ఈత నేర్పించడానికి కొందరు కోచ్ లు పౌరుల నుండి ముక్కు పిండి రూ. 2000 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. స్విమ్మింగ్ పూల్ ను, పరిసరాలను ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాల్సిన కార్మికులు, దానిని పక్కనపెట్టి నిబంధనలకు విరుద్ధంగా ఆవరణలోనే ఈత కోసం ఉపయోగించే కాస్ట్యూమ్స్ ను అమ్ముతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే విజయ్ నగర్ కాలనీలోని జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్‌లో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది సిమ్మింగ్ చేయడానికి వచ్చే వారి నుండి బహిరంగంగా డబ్బులు వసూలు చేస్తున్న ఫోటోలు 'నిఘా న్యూస్ 'కు చేతికి చిక్కాయి. అదేవిధంగా ఇక్కడ పనిచేసే కార్మికుడు కాస్ట్యూమ్ అమ్ముతున్న ఫోటోలను సైతం సామాజిక కార్యకర్తలు నిఘా న్యూస్ కు పంపించారు. ఇదేవిధంగా జిహెచ్ఎంసి పరిధిలోని మరికొన్ని స్విమ్మింగ్ పూల్‌లలో ఇదే అవినీతి దందా జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.





## పెద్దపల్లి మార్కెట్లో వ్యక్తి దారుణ హత్య



**పెద్దపల్లి, ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. పట్టపగలు స్థానిక మార్కెట్ యార్డులో ఓ వ్యక్తి అందరూ చూస్తుండగా మరో వ్యక్తిని కిరాతకంగా పొడిచి చంపాడు. హత్య చేసిన అనంతరం నిందితుడు మృతుడి శరీరంపై కొద్దిసేపు నిలబడ్డాడు. ఈ దారుణాన్ని చూసిన స్థానికులు భయంతో పరుగులు తీశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో అప్పన్నపేట గ్రామానికి చెందిన పొలం కుమార్ (40)ను ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ కత్తితో మెడపై పొడిచి దారుణంగా హత్య చేశాడు. హత్య చేసిన అనంతరం సతీష్ మృతుడి శరీరంపై కొద్దిసేపు నిలబడి అక్కడి అరుగుపై కూర్చున్నాడు. హత్య జరిగిన ప్రాంతంలో మరో మహిళ ఆపస్మారక స్థితిలో కనిపించింది. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ వివాహేతర సంబంధమే కారణమని పోలీసులు పేర్కొంటున్నారు. నిందితుడు సతీష్ భార్యతో మృతుడు కుమార్ కు వివాహేతర సంబంధం ఉందని, ఈ క్రమంలోనే హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com